




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 139 | శుక్రవారం 27 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 139 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 FRIDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు: సీఎం చంద్రబాబు

**స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ**

**2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం**



అమరావతి: స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

4వ పేజీలో

## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా




దిల్లీ: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది.ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

## రాజమండ్రిలో ‘అఖండ గోదావరి’ పర్యాటక ప్రాజెక్ట్‌కు ..

# శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కళ్యాణ్

- రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు
- కేంద్రం రూ.375 కోట్లతో రాష్ట్రంలో చేపట్టనున్న పర్యాటక ప్రాజెక్టులు
- ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని తిలకించిన షెకావత్, పవన్
- గోదావరి రివర్ ఫ్రంట్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం పరిశీలన
- హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు

రాజమండ్రి : రాజమండ్రిలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం అంకురార్పణ జరిగింది. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం గోదావరి తీర ప్రాంత అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు.శంకుస్థాపన కార్యక్రమం అనంతరం, కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న రూ.375 కోట్ల నిధులతో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని గజేంద్ర సింగ్ షెకావత్, పవన్ కల్యాణ్ తిలకించారు.

4వ పేజీలో



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ అభిప్రాయం తెలపండి: మంత్రి నాదెండ్ల



4వ పేజీలో

అమరావతి: రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారుల అభిప్రాయాలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రేషన్ డిపోల వద్ద క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## తిరుమల శ్రీవారి ప్రాణదాన ట్రస్టుకు ఎన్నారై భారీ విరాళం



అమరావతి: టీటీడీకి గురువారం భారీగా విరాళాలు అందాయి. ప్రముఖ టెక్నాలజీ సంస్థ గూగుల్ వైస్ ప్రెసిడెంట్, ఎన్నారై అయిన తోట చంద్రశేఖర్ టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు కోటి రూపాయల భారీ విరాళాన్ని అందించారు. మరోవైపు అమలాపురానికి చెందిన ఓ భక్తుడు పెద్ద సంఖ్యలో హెల్మెట్లను దేవస్థానానికి సమర్పించారు.గూగుల్ సంస్థలో కీలక పదవిలో ఉన్న తోట చంద్రశేఖర్, తిరుమలలోని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు తనవంతుగా కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఛైర్మన్ బీఆర్ నాయుడుకు అందజేశారు. తోట చంద్రశేఖర్ చూపిన ఈ దాతృత్వానికి టీటీడీ ఛైర్మన్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్టు ద్వారా టీటీడీ అనేకమంది పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.అలాగే తూర్పు గోదావరి జిల్లా అమలాపురానికి చెందిన నిమ్మకాయల సత్యనారాయణ అనే భక్తుడు టీటీడీకి తనవంతు సహాయం అందించారు. ఆయన సుమారు రూ. 15 లక్షల విలువ చేసే 2వేల హెల్మెట్లను టీటీడీకి విరాళంగా ఇచ్చారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి సత్యనారాయణ ఈ హెల్మెట్లను అందజేశారు. దేవస్థానం అవసరాలకు ఈ హెల్మెట్లు ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వానికి..

# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది: జగన్

**ఏపీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై జగన్ ధ్వజం**

**రాజ్యాంగ ఉల్లంఘనలంటూ ఆరోపణ**

**ఖనిజ సంపద తాకట్టు, సంఘటిత నిధి ప్రైవేటుపరం అంటూ విమర్శలు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొ దిలేసి, రాజ్యాంగ నిబం ధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శి ంచారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు.2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు.

4వ పేజీలో

# ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం

**ఉమ్మడి ప్రకటనపై సంతకానికి రాజ్‌నాథ్ నిరాకరణ**



న్యూఢిల్లీ : అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురు వారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనా లకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది.సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో,

4వ పేజీలో

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# రెడ్ క్రాస్‌లో బాపట్ల తహసిల్దార్ షలీమా సేవలు అద్భుతం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడంతో పాటు రెడ్ క్రాస్ ద్వారా విశేషమైన సేవలందిస్తున్న బాపట్ల తహసిల్దార్ షలీమాను జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఘనంగా అభినందించారు. బాపట్ల మండలంలో రెడ్ క్రాస్ సభ్యత్వాలను అత్యధికంగా చేయించడంతోపాటు బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్లో రెడ్ క్రాస్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా వివిధ శాఖలకు చెందిన అధికారులను సత్కరించారు. మొదటి నుండి బాపట్ల మండలం ప్రథమ




స్థానంలో నిలవడంతో తాహశిల్దార్ షలీమా ను ప్రత్యేకంగా అభినందించి రెడ్ క్రాస్ కండవాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతుల మీదగా తనకు అవార్డు వచ్చింది అంటే అందుకు కారణం జిల్లాలోని వివిధ శాఖల అధికారుల చేసిన కృషి ఫలితమే అన్నారు. బాపట్ల డివిజన్లో ఆర్డీవో గ్లోరియా తాహశీల్దార్ ల ద్వారా ప్రత్యేకంగా రెడ్ క్రాస్ సభ్యత్వాలను అత్యధికంగా చేయించడంతోపాటు ప్రజలలో అవగాహన కల్పించడం కూడా సంతోషనీయమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, జిల్లా వైద్య శాఖ అధికారి విజయమ్మ, బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: ముత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను సమాజంలో పూర్తిగా నిర్మూలించినప్పుడే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్,



హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా "నషా ముక్త్ భారత్" కార్యక్రమం గురువారం బాపట్లలో జరిగింది. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు, వివిధ శాఖల సమన్వయంతో బాపట్ల పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీని పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. మాదకద్రవ్యాలను వినియోగించరాదంటూ ర్యాలీలో పాల్గొన్న యువత ప్లకార్డులు చేతబూని పెద్ద పెట్టున నినదించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం కూడలిలో మానవహారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. గంజాయి ఉత్పత్తి, వాడకం, విక్రయం రవాణా చేయడం నేరమని

పార్లమెంటు సభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. కొంతమంది వ్యక్తులు చిన్నారులు, యువతనే లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నారని చెప్పారు. సంఘ విద్రోహశక్తులు అక్రమార్జన కోసం పిల్లలకు బలవంతంగా అలవాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ప్రభుత్వ విధుల్లో ఉన్నప్పుడు సాధించిన విజయాలను ఆయన గుర్తు చేసుకున్నారు. మంచి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాపట్లలో గంజాయి ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాలను పూర్తిగా అరికట్టినట్లు చెప్పారు. వాటి బారిన పడకుండా మన పిల్లలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగినట్టుగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలంటే మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలన్నారు. సంఘవిద్రహశక్తులే మన పిల్లల భవిష్యత్తును పాడు చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలతో కలిగే నష్టాన్ని తెలుసుకుని వాటిని వ్యతిరేకించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత బానిసలై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు మాదకద్రవ్యాలకు బాపట్ల జిల్లా చోటు ఇవ్వరాదన్నారు. ఇందుకొరకే ప్రజలను విస్తృతంగా చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. బాపట్లను నషా ముక్త్ జిల్లాగా నిలపడానికి అందరూ కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాలు తయారీ, వినియోగం, రవాణా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామన్నారు. కొందరు తమ స్వలాభం కొరకు విద్యా సంస్థలను లక్ష్యంగా చేసుకుని విక్రయాలు సాగిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం, జీవితం కృంగిపోతుందని, నైతిక విలువలు లేని వ్యక్తులుగా అశాంతితో నేర ప్రవృత్తిలోకి వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రావాలి, ఆరోగ్యకరమైన మంచి సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞపూనాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మించే బాధ్యత పోలీసులపై ఉందని వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంచి సమాజ నిర్మాణం కొరకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే చెడును విడిచి పెట్టడం, మంచి విషయాలపై పిల్లలకు మార్గ నిర్దేశం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు.



మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో అందరిని సమీకరించుకుని పెద్ద ఎత్తున



ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నావ న్నారు. బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఐదు వేల మందికి పైగా విద్యార్థులు, యువత, ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో 80% మేర గంజాయి కేసులు తగ్గాయన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జిల్లాలో ఈగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు ఆలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించినా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదు లో బాపట్ల జిల్లాకు రాష్ట్రంలో ప్రథమస్థానం



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలను విస్తరింప చేయడానికి చర్యలు




తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో రెడ్ క్రాస్ సేవలు వెలకట్టలేనివన్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వల నమోదుతో రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. గవర్నర్ చేతుల మీదుగా "రెడ్ క్రాస్ బెస్ట్ అవార్డు" అందుకోవటం గర్వంగా ఉంద న్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వాల నమోదు లో రాష్ట్రంలోనే ప్రథమస్థానం నిలిచామన్నారు. కృష్ణానది వరదల సమయంలో వరద బాధితులకు రెడ్ క్రాస్ బృదం అందించిన సేవలు భేష్ అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు ఎంతో సహాయంగా ఉన్నయన్నారు. ప్రపంచంలో రెడ్ క్రాస్ మంచి స్వచ్ఛంద సంస్థఅని అన్నారు. విపత్తులు, అత్యవస ర సమయాల్లో రెడ్ క్రాస్ సేవలు అభి నంద నీయమన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంరక్షణలో రెడ్ క్రాస్ ముందు ఉంటుందని ఆయన అన్నారు. సభ్యత్వల నమోదు లో ముఖ్య పాత్ర పోషించిన అధికారు లకుజిల్లా కలెక్టర్ జ్.వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా పంచాయతీ అధికారి



ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షుడు నారాయణ



బట్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల రూరల్) జూన్ 26: మాదక ద్రవ్యాలతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని యువత ప్రమాదాన్ని గ్రహించి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూర్యలంక కోస్టల్ సెక్యూరిటీ సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సూరలంకలోని ఎయిర్ పోర్స్ స్టేషన్లో గల కేంద్రీయ విద్యాలయం, ముత్తయిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కలిగే భౌతిక, మానసిక, సామాజిక నష్టాలపై విద్యార్థులకు వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చైతన్యంతో ముందుకు సాగుతూ మంచిగా చదువుకొని తల్లితండ్రుల ఆశయాలు నెరవేర్చే దిశగా అడుగులు వేయాలన్నారు. మదకద్రవ్యాలు సేవించడం వల్ల అనారోగ్య పాలై ఎన్నో సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుందని ఇప్పటికే అనేకమంది యువత చెడు వ్యసనాలకు బానిసలై జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని వివరించారు. యువత కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల అధ్యాపకులు, ఎస్సైలు నాగ శివారెడ్డి, శ్రీనివాసరావు లు ఉన్నారు.

# అనారోగ్య బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం



రాయల్ జర్నలిజం(వేమూరు) జూన్ 26: అనారోగ్య బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు అన్నారు. గురువారం నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన జాస్తి బేబీ సరోజినీ కి రూ.1,48,636, కొల్లూరు మండలం రావికంపాడు గ్రామానికి చెందిన దొడ్డపనేని రాజేంద్ర ప్రసాద్ కు రూ.87,505, వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన విష్ణు మూలకల సీతారామమ్మకు రూ.55,206 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. మెరుగైన సమాజాన్ని నిర్మించి ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని వివరించారు.

## పేద మహిళ అంత్యక్రియలకు..

# "ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్" ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూన్ 26: పేదరికం లో ఉన్నమరియమ్మ అనే మహిళ పైగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన మరియమ్మ అంత్యక్రియలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణంలోని బేతని కాలనీ చెందిన మరియమ్మ అనే మహిళ అకస్మాత్తుగా మృతి చెందడంతో మన ఆర్గనైజేషన్ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశామన్నారు. ఈమె భర్త గత రెండు సంవత్సరాల క్రితం మరణించి ఉండగా వీరికి ఇద్దరు ఆడపిల్లలు పేదరికంలో ఉండటంతో ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ పిలుపు మేరకు మట్టి ఖర్చులకు సహాయం చేశామన్నారు. ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని కార్యదర్శి బత్తుల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు సుభాని, బంద్రెడ్డి అంకమ్మరావు, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# డ్రగ్స్, గంజాయిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోంది

రాయల్ జర్నలిజం(పర్చూరు) జూన్ 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందని, డ్రగ్స్ వల్ల ఆ కుటుంబమే కాదు.. సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని, మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన విడుదల చేశారు. నేడు యువత ఎక్కువగా డ్రగ్స్, గంజాయికి బానిసలు కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలై వ్యసనాంగా మారుతుందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరం భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై పటిష్ఠ చర్యలు ద్వారా "గంజాయి ఆంధ్రప్రదేశ్"అనే మచ్చను తొలగించి, మళ్ళీ 'అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కృషి ప్రారంభించిందన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పరివేక్షిస్తోందని చెప్పారు. గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' విభాగాన్ని ఏర్పాటు చేసిందని, ఈ ఫోర్స్ గంజాయి సాగు, రవాణా, వినియోగం సహా ప్రతి దశలో నిఘా పెట్టి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి బయట నుండి వచ్చే స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్టు చెప్పారు. డ్రోన్లు, శాటిలైట్లు, జీపీఎస్ ట్రాకింగ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, ఎయ్యిఐ




ఆధారిత సీసీ టీవీలు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. గత ప్రభుత్వంలో గంజాయి కేంద్రంగా పేరుగాంచిన అల్లూరి జిల్లాలో నేడు గంజాయి సాగు తగ్గిపోగా, మారుమూల గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. స్థానిక పోలీసులు, అధికారులు గిరిజనులను చైతన్యవంతుల్ని చేస్తూ గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గిరిజన రైతులు, స్థానిక ప్రజలు, విద్యార్థుల మధ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి జిల్లాలోనూ నార్కోటిక్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటయ్యాయని, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులతో కలిసి 'పరివర్తన' పేరిట చర్చా సమావేశాలు నిర్వహిస్తూ, గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నారన్నారు.

రాష్ట్రాన్ని గంజాయిరహితం చేయడంలో భాగంగా స్మగ్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు సాగుదారులను గుర్తించి వారికి ప్రభుత్వ పథకాలను రద్దు చేయాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉందని చెప్పారు. కఠిన చర్యలు విస్తృత నిఘా వల్ల గంజాయి సాగు గత సంవత్సరాలలో 11,000 ఎకరాల నుండి ప్రస్తుత సంవత్సరంలో 100 ఎకరాల కంటే తక్కువగా ఉందన్నారు.

గంజాయిప్రదేశ్ గా మార్చిన జగన్ రెడ్డి పాలన....

అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని గత వైసీపీ పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మార్చారని ఎమ్మెల్యే ఏలూరి ధ్వజమెత్తారు. గంజాయి సరఫరాకు ఆంధ్ర రాష్ట్రాన్ని దేశానికే రాజధానిగా వైసీపీ పాలకులు నిలిపారన్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాలకు బానిసలై గత ఐదేళ్ల పాలనలో 1,745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు, కాలేజీలు, ట్యూషన్ బడ్డీలు ప్రదేశాలు మత్తు పదార్థాల కేంద్రాలుగా మారిపోయాయని ఆరోపించారు. విద్యాసంస్థల పరిధుల్లోనే గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు ఎన్నో వెలుగులోకి వచ్చాయన్నారు. తన పాలనలో రాష్ట్రాన్ని గంజాయి అడ్డగా మార్చి, యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడిన జగన్మోహన్ రెడ్డి, తెనాలిలో గంజాయి బానిసలుగా మారి పోలీసులపై దాడికి పాల్పడ్డ వారిని పరామర్శించి మరింత నీచమైన రాజకీయ సంస్కృతికి దారితీశాడని ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు.

# భవిష్యత్తు వైపు అడుగులు వేస్తూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదు: ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు




రాయల్ జర్నలిజం(చీరాల) జూన్ 26: యువత భవిష్యత్తు వైపు అడుగులు వేస్తూ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యం వైపు పరుగులు తీయాలని ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన మత్తు రహిత సమాజం మా లక్ష్యం అనే నినాదంతో సే నో టూ డ్రగ్స్ కార్యక్రమం గురువారం పట్టణంలో పలు పాఠశాల విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు ప్రపంచ యాంటీ డ్రగ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాలకు నో చెప్పాలి అనే నినాదాలతో ర్యాలీ సాగింది. డ్రగ్స్ లైఫ్ ను నాశనం చేస్తాయి అని సే నో టు డ్రగ్స్ వంటి సందేశాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల వయస్సే ప్రమాదకరమైన మలుపు తీసుకునే దశ అని డ్రగ్స్ వంటి ప్రలోభాల నుంచి రక్షించడానికి ఈ విధమైన కార్యక్రమాలు చాలా కీలకం అని అన్నారు. విద్యార్థుల్లో డ్రగ్ వ్యసన దుష్పరిణామాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పట్టణం లోని పలు ప్రధాన రహదారిలో ఈ ర్యాలీ సాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. అనంతరం స్థానిక గార్ల్స్ హైస్కూల్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞతో ముగించారు. కార్యక్రమం తహసీల్దార్ గోపి కృష్ణ, ఎంపీడీవో శివన్నారాయణ, ఎంఈఓ లు పి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి సుధారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ను బలోపేతం చేసేందుకు మున్సిపల్ కమీషనర్ రఘునాథరెడ్డి చేస్తున్న కృషి అమోఘం

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: రెడ్ క్రాస్ ను బలోపేతం చేసేందుకు మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. బాపట్ల జిల్లాలో రెడ్ క్రాస్ మెంబర్ షిప్ ప్రథమ స్థానంలో నిలవడంతో వివిధ శాఖల అధికారులకు సత్కార కార్యక్రమాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి అత్యధికంగా సభ్యులను చేర్పించడంలో విశేష కృషిచేసిన నేపథ్యంలో కమీషనర్ ను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాపట్ల ప్రెసిడెంట్ శ్రీ.బి. నారాయణ భట్టు, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియా, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.




# సేవ చేసేందుకు ఎందరో సేవకులను రెడ్ క్రాస్ సంస్థలో చేర్పించిన తహాసిల్దార్ బ్రహ్మయ్య అభినందనీయుడు

రాయల్ జర్నలిజం(పర్చూరు) జూన్ 26: రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సేవ చేసేందుకు ఎందరో సేవకులను తహసిల్దార్ బ్రహ్మయ్య రెడ్ క్రాస్ సంస్థలు చేర్పించడం అభినందనీయమని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్యను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 మందిని రెడ్ క్రాస్ సంస్థలు మెంబర్ షిప్ కల్పించే అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందని, మీరందరి ద్వారా సమస్త ద్వారా అనేక సేవా కార్యక్రమాలు రానున్న రోజుల్లో చేయనున్నామని పేర్కొన్నారు.




తన సేవకు గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం పొందడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని వివరించారు. నూతన నెంబర్లుగా చేర్చేందుకు తనకు సహకరించిన డిప్యూటీ తహసిల్దార్, మండల సర్వేయర్లు, వీఆర్వోలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున 108 మంది ని మెంబర్ షిప్ చేర్పించినందుకు జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన పర్చూరు మండల తాహాసిల్దారు బ్రహ్మయ్య అవార్డు స్వీకరించారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తాసిల్దారు బ్రహ్మయ్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఇచ్చిన అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా తాహాసిల్దారు మాట్లాడుతూ 108 మందిని మెంబర్ షిప్ చేర్పించడానికి సహకరించిన ఎస్సై , డిప్యూటీ తాసిల్దార్ కు , మండల సర్వేయర్లకు వీ.ఆర్.ఓ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# రైతు సేవ కేంద్రాలు ద్వారా రైతులకు వరి విత్తనాలు సబ్సిడీపై అందించటానికి సిద్ధం



రాయల్ జర్నలిజం(వేమూరు) జూన్ 26: రైతులకు అన్ని విధాల అండగా నిలబడతామని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు అన్నారు. గురువారం కొల్లూరు రైతు సేవ కేంద్రం నందు సబ్సిడీపై వరి విత్తనాలు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లూరు మండలానికి వరి రకం బిపిటి 5204 విత్తన రకం 240 క్వింటాళ్లు విత్తనాలు రైతు సేవ కేంద్రలు ద్వారా రైతులకు అందించటానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక కేజీ వరి విత్తనం పూర్తి ఖరీదు 43 రూపాయలు గాను 5 రూపాయలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. సబ్సిడీ పోను రైతు ఒక కేజీకి 38 రూపాయలు చెల్లించాలని , రైతులు కేంద్రాల ద్వారా విత్తనాలను సబ్సిడీ ద్వారా పొంది వ్యవసాయ పనులు మొదలు పెట్టాలని పేర్కొన్నారు. వరి పండించే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

# అపార సేవలు అందించిన "హస్సన్" కు కలెక్టరేట్ లో ప్రత్యేక ప్రశంసా పురస్కారం




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: మీడియా రంగం లో అపార అనుభవం కలిగి, ఎంతో కాలంగా టివీ 9 బాపట్ల ప్రతినిధిగా నీతి కి నిజాయితీకి మారుపేరుగా విలువైన వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ సమాజ అభ్యున్నతి దోహదపడటమే కాకుండా న్యాయవాదిగా, నోటరీగా, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కు గౌరవ అధ్యక్ష్యునిగా కొనసాగుతూ "హస్సన్" అనే కాలము పేరుతో ఎన్నో ప్రఖ్యాతి గాంచిన నవలలు రచించిన ఓ రచయితగా తనకంటూ ప్రతేకస్థానాన్ని సంపాదించుకున్న సుబ్రహ్మణ్యేశ్వర రావు గురువారం కలెక్టరేట్ లో జరిగిన రెడ్ క్రాస్ సొసైటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి చేతులమీదుగా ప్రత్యేక ప్రశంసా పురస్కారం అందుకోవటం ఎంతో ఆనందదాయకమని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. తాను ముమ్మందు మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# 10 లక్షల మొక్కలు నాటటమే నా లక్ష్యం

## ప్రపంచ మొక్కల యాత్రికుడు ముత్తు సేల్వాన్




రాయల్ జర్నలిజం(బాపట్ల) జూన్ 26: ప్రాణవాయువు అందక ఎవరూ మృతి చెందకూడదన్న లక్ష్యంతో తమిళనాడులోని కోయంబత్తూరుకు చెందిన ముత్తు సెల్వన్ సైకిల్ పై ఆసియా దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టాడు. గురువారం బాపట్ల చేరుకున్నాడు. 'కొవిడ్ సమయంలో ఆక్సిజన్ లేకుండా చాలామంది మృత్యువాత పడడం నన్ను తీవ్రంగా కలచివేసిం ది. దీంతో 2021 డిసెంబరులో ఈ యాత్రను ప్రారంభించాను. దారిపొడవునా పెద్దఎత్తున మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నా. ఈక్రమంలో మన దేశంతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ తదితర ప్రాంతాలకు వెళుతున్నారు. రోజుకు 50 కి.మీ. ప్రయాణిస్తున్నా. ఏకంగా 39,900 కి.మీ. నా ప్రయాణంలో 10 లక్షల మొక్కలు నాటనున్నా. ఇప్పటివరకు 4.55 లక్షల మేర మొక్కలు నాటినట్టు తెలిపాడు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన వారు అల్లం గోపికృష్ణ, మందపాటి ఆంధ్రయ, భోగిరెడ్డి రమేష్ రెడ్డి కర్పూరపు రామారావు, వేమవరపు విజయ్ కుమార్ చేజర్ల సతీష్, అయినంపూడి శాలెం రాజు, అదే వంశీ, కారుమూరి అంజనేష్, గుర్రపు శాల జోషి తదితరులు పాల్గొన్నారు

# చేతి వృత్తుల వారికి తోపుడుబండ్లను అందించిన రోటరీ క్లబ్




రాయల్ జర్నలిజం(పర్చూరు) జూన్ 26: చిరు వ్యాపారులు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందజేస్తున్న తోపుడుబండ్లతో వ్యాపారాలు చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ చార్టర్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆర్థిక సహాయముతో సంయుక్తంగా బహూకరించిన మూడు తోపుడుబండ్లను చేతి వృత్తుల వారికి అందజేశారు. గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులైన పొత్తూరి రవిచంద్ర, తులసి నాగరాజు, అద్దంకి రాంబాబు లకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుకరించిన తోపుడు బండ్లను ఇతరులకు ఇవ్వటం, అద్దెకు ఇవ్వటం చేయకుండా తమ తమ కుటుంబాలకు ఆసరాగా వాడుకోమని చెప్పారు. లబ్ధిదారులు రోటరీ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగభైరు శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, పాబోలు ఉదయభాస్కర్, కాసా అశోక్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, పోలిశెట్టి చంద్రశేఖర రావు, లబ్ధిదారుల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో 'అఖండ గోదావరి' పర్యాటక ప్రాజెక్ట్‌కు ..

# శంకుస్థాపన చేసిన షెకావత్, పవన్ కళ్యాణ్



(మొదటి పేజీ తరువాయి)

అనంతరం, గోదావరి తీరంలోని రివర్ ఫ్రంట్ వ్యూ పాయింట్ నుంచి అఖండ గోదావరి ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు వారికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా పర్యాటకం గణనీయంగా వృద్ధి చెందుతుందని, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. వీరితో పాటు కూటమి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, గిడ్డి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటరాజు, చిర్రి బాలరాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కూడా హాజరయ్యారు. అలాగే, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులు, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.





# తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ–2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

**45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు**

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

**లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ**

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు–సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తిరుపతిలో మాన్యుఫాక్చరింగ్ స్పేస్ సిటీ**

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్–పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్–కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్–ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట – చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి %-% శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ–2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్–2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్–స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ , శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది.

# ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు. ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.

## కూటమి ప్రభుత్వానికి..

# ఆర్థిక క్రమశిక్షణ లోపించింది: జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఎన్‌సీడీ బాండ్లకు అదనపు హామీగా, గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అయిన ఖనిజ సంపదను కేవలం రూ. 9,000 కోట్ల బాండ్ల కోసం తాకట్టు పెట్టిందని జగన్ విమర్శించారు. రాష్ట్ర సంఘటిత నిధికి ఇలా ప్రైవేటు వ్యక్తులకు అనుమతి ఇవ్వడం, ఇంత భారీ మొత్తంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం చూస్తుంటే, ఈ బాండ్లు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే రాష్ట్ర అభివృద్ధి రుణాల (ఎస్‌డీఎల్) కంటే ఎక్కువ సురక్షితమైనవిగా భావించాలా? అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ, ఏపీఎండీసీ బాండ్లను 9.30 శాతం అధిక వడ్డీ రేటుకు జారీ చేశారని, ఇది ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి రుణాలపై ఉన్న వడ్డీ రేటు కంటే 2.60 శాతం ఎక్కువని జగన్ తెలిపారు. ఈ అధిక వడ్డీ రేటు కారణంగా ఏపీఎండీసీపై ఏటా అదనంగా రూ. 235 కోట్ల భారం పడుతుందని, ఈ బాండ్ల కాలపరిమితి పదేళ్లుగా ఉందని తెలిసిందని అన్నారు. ఈ అదనపు భారం వల్ల లబ్ధి పొందింది ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ ఎన్‌సీడీల జారీతో, టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ 13 నెలల కాలంలో సమీకరించిన బడ్జెట్, ఆఫ్–బడ్జెట్ రుణాలు, గత ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న రుణాల్లో 50 శాతానికి పైగా ఉన్నాయని జగన్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ప్రభుత్వ రుణాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పారదర్శకత పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మీ అభిప్రాయం తెలపండి: మంత్రి నాదెండ్ల

(మొదటి పేజీ తరువాయి)

**క్యూఆర్ కోడ్‌తో నేరుగా మీ స్పందన**

రేషన్ కార్డుదారులు తమ స్మార్ట్‌ఫోన్లతో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఒక వెబ్ ఫారమ్‌లోకి ప్రవేశిస్తారని మంత్రి నాదెండ్ల వివరించారు. ఈ ఫారమ్‌లో ఆ నెల రేషన్ సరుకులు అందుకున్నారా? లేదా? సరుకుల నాణ్యత ఎలా ఉంది? తూకంలో ఏమైనా తేడాలున్నాయా? రేషన్ డీలర్ ప్రవర్తన, ఏవైనా అధిక ధరలు వసూలు చేశారా? వంటి ప్రశ్నలకు "అవును" లేదా "కాదు" అనే సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పౌరులు నమోదు చేసే ఈ వివరాలు, అభిప్రాయాలు నేరుగా ఉన్నతాధికారులకు చేరుతాయని, దీనివల్ల సమస్యలున్న చోట తక్షణమే చర్యలు తీసుకునేందుకు వీలు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారానే పౌర సేవలను మరింత మెరుగుపరచాలన్నది మా ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

**వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం**

మరో కీలక నిర్ణయంగా 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఇవాళ్టి నుంచే ప్రారంభించినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరికి ఐదు రోజుల ముందుగానే రేషన్ అందజేయనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా జులై నెలకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీని కూడా నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు .గతంలో ఇంటింటికీ రేషన్ పేరిట మొబైల్ యూనిట్ల ద్వారా జరిగిన పంపిణీ విధానంతో పోలిస్తే, ప్రస్తుతం రేషన్ డిపోల ద్వారా జరుగుతున్న పంపిణీ వ్యవస్థ మెరుగైన ఫలితాలను ఇస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. "ప్రజల అభిప్రాయాలే మాకు మార్గదర్శకం. ఈ నూతన వ్యవస్థలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, సేవలను మరింత మెరుగుపరిచేందుకు సహకరించాలి" అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ విధానాల ద్వారా పంపిణీ వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# గత ప్రభుత్వంలో గంజాయిని ప్రోత్సహించిన జగన్

## తణుకులో అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకుజూన్ 26: గత వైస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామానికి గంజాయి, డ్రగ్స్ పరిచయం చేసిన దుర్మార్గుడు అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో గంజాయి పండించి అక్రమంగా వ్యాపారం చేసి విరివిగా అన్ని గ్రామాలకు గంజాయి సరఫరా చేసే విధంగా వైసీపీ మాఫియా పని చేసిందన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తణుకులో గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీను ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. రూ. వేల కోట్లు విలువైన అక్రమ గంజాయి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు సరఫరా చేశారని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ పట్టుబడితే వాటి మూలాలు రాష్ట్రంలో కనిపించేవని విమర్శించారు. అలాంటి పరిస్థితుల నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అలాంటి మాఫియాలపై ఉక్కుపాదం మోపే విధంగా అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు. గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే మాఫియా వెన్నులో వణుకు పుట్టే విధంగా చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అ్యధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎక్కడెక్కడ గంజాయి సాగును అరికట్టి ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారికి అదే ఆఖరి రోజుగా చంద్రబాబు నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని అరికట్టి యువత వినియోగించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. గంజాయి, డ్రగ్స్ అరికట్టే విధంగా ప్రజలు ముందుకు రావాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించి ఎక్కడైనా సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ 1972 నెంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, ఎక్సైజ్ శాఖలకు చెందిన అధికారులు, పలు విద్యాసంస్థలకు చెందిన ప్రతినిధులు, విద్యార్థులు, కూటమి నాయకులు, నాయకులు పాల్గొన్నారు.



# మొహర్రం ఊరేగింపునకు భారీ ఏర్పాట్లు!




హైదరాబాద్: శుక్రవారం(జూన్ 27) నుంచి మొహరం నెల ప్రారంభం కాబోతుంది.మొహరమ్ అనేది ఇస్లామిక్ సంవత్సరంలోని మొదటి నెల. జూలైలో జరిగే అశూరా (10వ రోజు) ప్రత్యేకమైనది. ఇది ముఖ్యంగా షియా ముస్లింలు జరుపుకునే మతపరమైన ప్రత్యేక రోజు. షియా ముస్లింలు ఇమామ్ హుస్సేన్, అతని అనుచరుల మరణాన్ని స్మరించుకుంటూ సంతాపం వ్యక్తం చేస్తారు. అందులో భాగంగానే సంతాప సూచకంగా ఊరేగింపును నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో వేలాది మంది షియా ముస్లింలు పాల్గొంటారు. బిబి కా ఆలం డబ్బీర్పురా నుండి ప్రారంభమై చార్మినార్ హౌస్ పురాని హవేలీ మీదుగా వెళ్తూ చివరగా చాదర్ఘట్ వద్ద ముగుస్తుంది. ఈ క్రమంలోనే ఊరేగింపునకు హైదరాబాద్ పోలీసులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా జూలై 6న (ఆదివారం) జరగనున్న ఊరేగింపుపై సాలార్జంగ్ మ్యూజియంలో షియా కమిటీ మత పెద్దలతో హైదరాబాద్ సీపీ ఆనంద్ సమావేశం నిర్వహించారు. మొహర్రం ఊరేగింపు ప్రశాంత నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇతర సభ్యులు ప్రభుత్వ అధికారులు, జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది పోలీసులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొహరం ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ శాఖ అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టిందని తెలిపారు.ఊరేగింపు సందర్భంగా ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన వాహన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మరోవైపు ఈవ్‌టీజర్లను దూరంగా ఉంచడానికి పోలీస్‌లతో పాటు యాక్షన్ ఫోర్స్ సిటీ క్రైమ్ పోలీసులతో మొహరం ఊరేగింపు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ తెలిపారు. ఈ ఊరేగింపునకు వచ్చే ఏనుగుకు మంచి విశ్రాంతి లభించేలా రెండు మూడు రోజుల ముందే దానిని తీసుకురావాలని సూచించారు. ఏనుగు దగ్గరకు ఆ సమయంలో ప్రజలు ఎవరూ రాకుండా ఏనుగు చుట్టూ తగిన సురక్షిత స్థలం ఉండేలా చూస్తూ ఊరేగింపు కొనసాగాలని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..



న్యూఢిల్లీ : ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. 2025 జనవరి నుంచి ఏప్రిల్ వరకు %ణూ% 57.47 శాతానికి కి చేరింది. దీంతో, 2025 రెండో అర్ధభాగంలో డీఏ 3 శాతానికి పైగా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘం ప్రకారం, ఈ పెంపు 3 శాతం పెరగవచ్చు . అయితే, ఈ ప్రకటనకు ఇంకా రెండు నెలలు మిగిలి ఉన్నందున, ఈ నెల గణాంకాలను కూడా ఇందులో చేర్చవచ్చని అధికారులు భావిస్తున్నారుతాజాగా సవరించిన డీఏ పెంపును అమలు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం ఉంటుంది. సాధారణంగా జూలై చివరి వారం నాటికి ఆర్థిక శాఖ గణాంకాలను సమీక్షించి, కేబినెట్‌కు నివేదికను పంపుతుంది. తర్వాత మంత్రివర్గం దానికి ఆమోదం తెలిపి అధికారికంగా ప్రకటిస్తుంది. ఈ ప్రకటన తర్వాత నెలల వారిగా బకాయిలు కూడా చెల్లించబడతాయి.అయితే ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు డీఏలను పెంచుతుంది. మొదటిగా జనవరిలో డీఏ పెంపు ప్రకటన చేసి.. ఈ ప్రకటనకు సంబంధించిన డీఏలను మార్చి-ఏప్రిల్‌లో చెల్లిస్తుంది. రెండోసారి జూలైలో డీఏలను ప్రకటింది, రెండు-మూడు నెలలు తర్వాత వాటిని చెల్లిస్తుంది. అయితే రెండో సారి ప్రకటన తర్వాత బకాయిల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది.అయితే ఒక్కసారి డీఏ మొత్తం 50 శాతాన్ని దాటితే, దానిని ప్రభుత్వం ప్రాథమిక జీతంలో విలీనం చేస్తుంది. అయితే, ప్రస్తుత డీఏ 57.47% ఉన్నప్పటికీ, ఇది విలీనం కాలేదు. ఇది సాధారణంగా కొత్త వేతన సంఘం వచ్చినపుడు, డీఏను సున్నాగా మార్చి కొత్త ప్రాథమిక జీతంగా విలీనం చేస్తారు. మొత్తంగా, కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు డీఏ పెంపుపై ఆశలు పెట్టుకోవచ్చు. అధికారిక ప్రకటన కోసం జూలై చివరి వారం లేదా సెప్టెంబర్ మొదటివారాన్ని వేచి చూడాల్సిందే.

# శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనం - ఎప్పటి నుంచి అంటే

అమరావతి : నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో సామాన్య భక్తుల సౌకర్యార్థం జులై 1 నుంచి శ్రీశైల మల్లికార్జున స్వామి వారి ఉచిత స్పర్శ దర్శనం పునః ప్రారంభిస్తున్నట్లు శ్రీశైల దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. గతంలో లాగానే వారంలో 4 రోజుల పాటు అనగా మంగళ, బుధ, గురు, శుక్ర వారాలలో మధ్యాహ్నం గం.1.45 నుంచి 3.45 వరకు రెండు గంటల పాటు స్వామివారి ఉచిత స్పర్శ దర్శనం కొనసాగుతుందని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత నిస్తూ శ్రీ మల్లికార్జున స్వామిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలనే ప్రతీ భక్తుడి కోరికకు అనుగుణంగా ఈ ఉచిత స్పర్శ దర్శనం సౌకర్యం పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఉచిత స్పర్శ దర్శనంలో కూడా కొత్తగా టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఉచిత దర్శనం కోసం ఏరోజుకారోజు కౌంటర్ల ద్వారా టోకన్లను జారీ చేయబడుతాయన్నారు. ఈ కంప్యూటరైజ్డ్ టోకెన్లలో భక్తుని పేరు, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబరును నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ టోకెన్లను ఉచిత దర్శనం ప్రవేశద్వారం వద్ద గల స్కానింగ్ ద్వారా తనిఖీ చేసి భక్తులను ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు. టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందని.. వీరిని ఉచిత దర్శన క్యూలైన్ ద్వారా మాత్రమే అనుమతించనున్నట్లు తెలిపారు.ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఉచిత స్పర్శ దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులతో ధరించవలసి ఉంటుంది. భక్తుల రద్దీ కారణంగా మహాశివరాత్రి, ఉగాది, దసరా మహోత్సవాలు, శ్రావణ మాసం, కార్తిక మాసం, ప్రభుత్వ సెలవు రోజులలో ఈ ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉండదని తెలిపారు.

# అయ్యో దేవుడా.. బద్రీనాథ్ వెళ్తుండగా అలకనంద నదిలో పడిపోయిన బస్సు.. 11 మంది గల్లంతు



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్‌లోని రిషికేశ్ బద్రీనాథ్ జాతీయ రహదారి సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అలకనంద నదిలో పడిపోయింది. బస్సులో 19 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటన పార్ఘోల్తీర్ సమీపంలో జరిగింది.. అక్కడ ఒక మినీ బస్సు ట్రక్కును ఢీకొట్టింది.. ఈ క్రమంలో బస్సు అదుపు తప్పి నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించాడు. చాలా మంది ప్రయాణికులు నీటిలో గల్లంతయ్యారని అధికారులు పేర్కొంటున్నారు.ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, ాణ=ఖీ, పోలీసులు, పరిపాలన బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. వెంటనే సహాయక చర్యలను ప్రారంభించాయి. రుద్రప్రయాగ్ జిల్లాలోని ఘోలాతిర్ ప్రాంతంలో ఒక బస్సు అదుపు తప్పి అలకనంద నదిలో పడిపోయిందని పోలీసు ప్రధాన కార్యాలయ ప్రతినిధి ఐజి నీలేష్ ఆనంద్ భరానే తెలిపారు.సమాచారం ప్రకారం.. బస్సులో 19 మంది ప్రయాణిస్తున్నట్లు చెబుతున్నారు. వారిలో ఏడుగురిని రక్షించారు. 11 మంది గల్లంతైనట్లు అధికారులు చెబుతున్నారు. ఒకరు మరణించారు.

రుద్రప్రయాగ్ నుంచి బద్రీనాథ్ వెళ్తోన్న బస్సు..

రెస్క్యూ టీం కొంతమందిని రక్షించి చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.. అక్కడ వారు చికిత్స పొందు తు న్నారు. వారిలో చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయి. కేదార్‌నాథ్ నుండి ప్రయాణించిన తర్వాత, ఈ ప్రయాణికులు రాత్రి రుద్రప్రయాగలో ఉండి గురువారం అంటే ఈరోజు ఉదయం బద్రీనాథ్‌కు బయలుదేరాలని ప్లాన్ చేసుకున్నారని చెబుతున్నారు. కానీ గోచార్ సమీపంలో, బస్సు అకస్మాత్తుగా ట్రక్కును ఢీకొట్టడంతో నదిలో పడిపోయింది. సమాచారం ప్రకారం, ఇప్పటివరకు 8 నుండి 9 మంది ఆసుపత్రిలో చేరారు.. వారు చికిత్స పొందుతున్నారు. తాము కేదార్‌నాథ్ నుండి బద్రీనాథ్‌కు వెళ్తున్నామని.. అప్పుడు ఒక ట్రక్కు తమ బస్సును ఢీకొట్టిందని చెప్పాడు.. ఈ ఘటన అనంతరం ట్రక్కు డ్రైవర్ అక్కడి నుండి పారిపోయాడు. ఢీకొన్న తర్వాత బస్సు అదుపు తప్పి నదిలో పడిపోయింది.

# బనకచర్ల ప్రాజెక్ట్‌పై ముదురుతున్న రాజకీయం.. మళ్లీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్!



అమరావతి : తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెల ంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది.

బీఆర్ఎస్ టార్గెట్‌గా కాంగ్రెస్ వ్యూహాలు

అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళు తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.

బీఆర్ఎస్ టార్గెట్‌గా బనకచర్లపై ఉత్తమ్ ప్రజెంటేషన్

మరోవైపు గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.

బనకచర్లపై బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ ఎత్తులు

ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది.

# భారీ వర్షాలు.. పాఠశాలలకు సెలవులు ప్రకటించిన అధికారులు!

హైదరాబాద్: ఈ వారం రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున కర్ణాటక, కేరళలోని అధికారులు అనేక జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. వివిధ ప్రాంతాలలో నివసించే వారికి భద్రతా సలహాలు కూడా జారీ చేశారు అధికారులు. కర్ణాటకలో, దక్షిణ కన్నడ జిల్లాలోని బెల్తంగడి తాలూకాలోని అన్ని అంగన్‌వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు జూన్ 26న ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసివేశారు. అయితే వర్షాలు భారీగా కురుస్తుండటంతో మరిన్ని రోజులు సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. దక్షిణ కన్నడ జిల్లా యంత్రాంగం జిల్లా అంతటా అధికారికంగా సెలవు ప్రకటించనప్పటికీ, గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బెల్తంగడి తాలూకాలోని పాఠశాలలు మూసి ఉంచారని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కొడగు జిల్లా కూడా పాఠశాలలకు వర్షపు సెలవు ప్రకటించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న, లోతట్టు ప్రాంతాలలో జిల్లా అధికారులు తనిఖీలను పెంచారు. అధికారికంగా ప్రకటించే వరకు పాఠశాలలు తెరవవద్దని విద్యాశాఖ సూచించింది. అలాగే తరలింపు సన్నాహాలు, తాత్కాలిక ఆశ్రయాలు వంటి భద్రతా చర్యలను బలోపేతం చేశారు.అలాగే పొరుగున ఉన్న కేరళలో ఇడుక్కితో సహా కనీసం మూడు జిల్లాలు జూన్ 26న విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాయని ఆన్‌మనోరమ తెలిపింది. తదుపరి ఆదేశాల వరకు విద్యా సంస్థలు తెరవవద్దని ప్రభుత్వం సూచించింది. రాష్ట్రంలోని అనేక ఇతర జిల్లాలు కూడా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరగతులను నిలిపివేసినట్లు ది హిందూ నివేదించింది. కేరళ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ స్థానిక అధికారులను అప్రమత్తంగా ఉండాలని కోరింది.గురువారం కేరళలో రుతుపవనాల వర్షాలు తీవ్రమయ్యాయి.



ఎర్నాకుళం, ఇడుక్కి, త్రిస్సూర్ జిల్లాలు జలమయం అయ్యాయి. భారత వాతావరణ శాఖ ఉదయం ఏడు జిల్లాల్లో 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, త్రిస్సూర్ జిల్లాల్లో ఉదయం మూడు గంటల పాటు %×వీణ% 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. 'ఆరెంజ్ అలర్ట్' అంటే 11 సెం.మీ నుండి 20 సెం.మీ వరకు భారీ వర్షపాతం నమోదవుతుంది. ఇంతలో వాయనాడ్ జిల్లాలోని ముందక్కై-చూర్లమల ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చూర్లమల నది పొంగి ప్రవహించింది. గత సంవత్సరం జూలైలో, ఈ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో 200 మంది మరణించారు. లెక్కలేనన్ని ఇళ్ళు ధ్వంసమయ్యాయి.గత 24 గంటల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వయనాడ్‌లోని ముందక్కై-చూర్లమల ప్రాంతంలో కొత్తగా వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఇక్కడ భారీ కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి సరిగ్గా ఒక సంవత్సరం తరువాత మళ్లీ కొండ చరియలు విరిగి పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. చూర్లమల నది ఉప్పొంగి ప్రవహిస్తోందని, బురద నీరు వేగంగా ప్రవహిస్తోందని, బెయిలీ వంతెన సమీపంలో నది ఒడ్డున కోతకు గురవుతోందని జిల్లా అధికారులు బుధవారం తెలిపారు. నదికి ఇరువైపులా మరమ్మతు పనుల కోసం నిల్వ చేసిన మట్టి కొట్టుకుపోయి, అట్టమల రహదారి, పరిసర ప్రాంతాలను ముంచెత్తింది. ఇటీవల కొండచరియలు విరిగిపడటం కొండ ప్రాంతాలలో, ముఖ్యంగా పుంచిరిమట్టం సమీపంలోని అటవీ ప్రాంతాలలో సంభవించిందని స్థానిక నివాసితులు విశ్వసిస్తున్నారు.

# Valour and Legacy: Remembering the Gorkha Heroes on VC Day

On 26 June 2025, the legendary Second Battalion of the Fifth Gorkha Rifles (Frontier Force), fondly called the "VC Paltan," marks the 81st anniversary of Victoria Cross Day — a stirring tribute to unparalleled courage, sacrifice and tradition. The Battalion's story is etched in both history and legend The Victoria Cross (VC) For Valour was the highest award for gallantry between 1856 and 1947 when the British Indian Army won 153 of the 1340 VCs, 25 VC winners being Gorkhas. The first VC was won on 26 June 1857. Till 1911, Indians were not eligible for VC. Instead, they were entitled to its equivalent Indian Order of Merit. The first Gorkha winner of IOM was Kishanbir Nagarkoti of 1/5 GR (FF). He bagged it four times earning a Gold Clasp. The highest number of VCs awarded in a single action over a protracted period was 11 VCs at Rorke's Drift in 1879 during the Boer War. The Sikh Regiment earned a maximum number of 14 VCs as a regiment. The Indian battalion that won the maximum number of VCs — Three — is the Second Battalion Fifth Gorkha Rifles( Frontier Force), all between 1943-44, uniquely two in a single action within 24 hours at Bishanpur near Imphal which along with the Battle of Kohima, prevented the Japanese from invading India.Today, 26 June 2025 is the 81st anniversary of VC Day being commemorated by the VC Paltan. Winning the For Valour medal is a mix of opportunity, luck and courage. On 26 May 1943, Havildar Gaje Ghale led the assault on Basha Hill for the third time; though severely wounded, he charged with his platoon against murderous crossfire, refusing to be evacuated to earn the VC. One year later heavily outnumbered by the enemy Subedar Netra Bahadur Thapa defended Mortar Bluff, BP and Water Piquets with his platoon unsuccessfully against repeated Japanese assaults for eight hours and was killed, earning VC posthumously. Naik Agan Sing Rai led the counter-attack; silencing a 37mm gun and later a bunker full of Japanese.His indomitable courage and ferocity forced the remaining Japanese to flee and the platoon to recapture the post within 24 hours. Rai won the third VC protecting the pivotal post to Imphal. Destiny would take the Battalion back to Mortar Bluff area 65 years later on a routine tour.The British did not permit Indian officers to command Gorkha soldiers which happened only after Partition 1947. Joining the Gorkhas on commission became very popular; also to travel to Nepal to learn about them, their land, language and culture. In 1959 I visited Barpak where Gaje Ghale was born. I met his father and others in the village which in 2015 was the epicentre of Nepal's horrendous earthquake. This May, VC Paltan's ex-servicemen in Nepal endearingly called Budhos, visited Barpak for the inauguration of a Gaje Ghale monument. In 1985, I met Agan Sing Rai again in his village Apswara, Okhaldhunga. He was popular as 'VC Baje'. Rai re-enacted the Mortar Bluff battle for me with every bit of battle craft laced with shock and awe but aided by Hercules's rum. He said his recently promoted Brigade Commander Brig Hedley, who was his former Commanding Officer, was breathing down his neck. He was mortally scared but retook Mortar Bluff. In 1978, I went looking for the late Subedar Netra Bahadur Thapa's village but probably had the wrong address. In 2022, 2/5 GR Budhos found the village — Raghugaon — in Tanhau where Netra's elder brother's children were staying. They found a plaque by the British 5 RGR Association which had built a Middle school in his name.The Ranchi reunion was no different from previous ones: a Sainik Sammelan followed by a wreath laying at the mobile VC memorial built in Trivandrum after the 1971 war. A Bada Khana was the high point of the VC Day where the Gorkha spirit was unleashed. The Madal or its improvised equivalent a jerry can provide the right rhythms for traditional Gorkha dances.The British used to call it 'nautch' and male Gorkhas would impersonate females — 'marunis' becoming 'tarunis'. There are stories of happy men falling for Taranis. In a vintage era, Budhos used to the Kodo elixir made from millet would cheerfully yield to Old Monk rum while calling one another with the last two digits of their erstwhile Army numbers — Pachees (25), Sattavan (57) and Pachasi (85). The Gorkha magic is in full play.The VC Paltan has its famed institutions and personalities to whom besides the winners of gallantry awards and the martyrs, the Remembrance Day is dedicated. Bachelor Mess Waiter Tek Bahadur fell in love after being superannuated and returned as he was indispensable to the history of every piece of silver and memento in the Officer's Mess though he also ensured young officers were kept on leash in the Mess. Barman Pritam Singh was the solitary sardar in the Paltan. He kept liquor cards and ensured adequate levels of alcohol in the bloodstream.He kept inventory of any rakhi abuse. Mohammad Yahya, the Tailor Master, was the Battalion's Wikipedia. He went into battle mustered as the Mess Cook. He could never keep his overbooked Order Book on schedule. His reply to the ever-delayed delivery of clothing invariably was Bholi (tomorrow) which never came. The Brits could not pronounce his name so they called him Charly, the Paltan called him Bholi Charly. His son as the Paltan's tailor is Mannu. The Battalion has fought all the wars — the recent actions in Ladakh including Op Snow Leopard —and earned several gallantry awards. The aim is to replicate the triple VCs with Param Vir Chakras. It is getting there through bold and courageous counter-insurgency operations like Rato Khukuri in J&K and other operations in the northeast. Lt Gen ZC Bakshi MVC, VrC, VSM, MacGregor Medal was the hero of his time. Later came Lt Gen Faridoon Bilimoria PVSM, ADC who rose to be Army Commander. Maj Gen Deepak Mehra KC, AVSM, VSM and Col KK Sharma Shaurya Chakra, Sena Medal and Bar are gallant Gorkhas.The Battalion's most recent achievement was winning the COAS citation for outstanding performance in Galwan. When not in battle, and in peace station, the battalion excels in sports, adventure and professional competitions. Subedar Krishna Bahadur Kunwar scaled new heights by climbing Mount Everest for a second time last month as part of the Indian Army's expedition. Naib Sub Ros Kumar Gurung represented the Indian Army paragliding team at the Telomoyo Cup 2024 in Indonesia.The Battalion was selected as the only Infantry unit from Eastern Command to lead the Republic Day marching column in 2024 and 2025.Hav Bhabindra Malla Thakuri captained the Indian Army football team during the Durand Cup 2024 while two other Paltan players were selected for the Army team 2025-26.The equally memorable Gorkhas are one's buddies, the radio operator and the driver. Tularam Pun was great at the wheel. In 1957 in Srinagar on a shopping errand for the Officer's Mess, I asked him to park the 1-ton truck behind a black Fiat outside the Nedou's

# Israel's unease over Iran's nuclear pursuit

Israel, surrounded by adversaries since its inception, has legitimate reasons to view Iran's nuclear ambitions as existential. To downplay these fears is to ignore history, geopolitics and the chilling statements of Iranian leaders Over the past several days, many experts and television anchors have been saying that the American air strikes on Iran's nuclear facilities were unprovoked.In the view of these 'experts' and TV journos, Iran has never held out an existential threat to Israel. Yet, Israelis, particularly their Prime Minister Binyamin Netanyahu, have repeatedly said throughout the global fora that Iran had been trying to develop a nuclear weapons programme whose only target was Israel, and which if not checked or eliminated, would have been used to wipe their country out of existence.It is necessary to put such claims of experts and journalists to the test of reality based on facts. I have on many occasions seen on several electronic and print media outlets Janab Mahmoud Ahmadinejad, former president of Iran thunder in his public speeches that Israel and the Jews are "a curse on civilisation" and need to be wiped out of existence, sooner or later. Such violent threats were Ahmadinejad's high-water mark when in office.He was twice elected president of the Islamic Republic of Iran. Iran is a much larger country than tiny Israel (whose geographical spread is more in metres than miles), and until its Islamic takeover in 1979, was also quite well-armed. On the other hand, Jews had just about got back on their feet after centuries of suffering and struggle and began life as the state of Israel in 1948. It should also be borne in mind that since the birth of Christianity, Jews have been the target of persecution, particularly in Europe.Throughout the Middle Ages, they were forbidden from owning land and seeking Government employment. Their livelihood depended mostly on trading and money-lending, and/or the practice of professions like medicine and law. Their confidence and morale suffered a near-death blow when the Nazis unleashed genocidal horror upon them in the form of the Holocaust.Anti-Semitism sounds like a mild expression, but for the Jews, its effects have been calamitous. Now that yet another war in West Asia has broken out, and Iran's nuclear facilities have been struck by the Israelis and Americans, would that country care to tell the world why they had been building such a large and complex nuclear programme, with many of its facilities buried deep underground if it was really for peaceful purposes as the Iranian mullah regime had been claiming? If it was for a nuclear deterrent, who was Iran itself afraid of? Who was Iran's serious threat? Was it Russia, China or the US? Other than these powers, there appears to be no country for Iran to be afraid of, and it has been geopolitically aligned with both Moscow and Beijing and against Washington. Possession of nuclear weapons, arguably, is a legitimate national desire, especially if a country perceives a threat to its existence or is



threatened.But Iran's nuclear programme, which is under international safeguards as the country is a signatory to the Non-Proliferation Treaty (NPT) and therefore, has voluntarily committed to forsake a nuclear weapons programme, rules out this excuse.Its obscurantist, religiously bigoted regime has been suspected to be clandestinely pursuing a weapons programme under the cover of a peaceful one, and the Iranian efforts to acquire centrifuges and other nuclear equipment, far beyond peaceful nuclear uses, have done nothing to allay these suspicions. It is easy to understand the Israeli reaction to the Iranian programme, provided one is not blinded by ideological blinkers.The Jewish state, after coming into existence in 1948, in the face of fierce opposition from all its Arab neighbours, has constantly had to wage war merely to safeguard its existence. The Jews did not have any country they could call their own before 1948. Imagine how precious their homeland must be to them, unlike many other people who take their countries and existence for granted.Because of its technological development, far superior training and access to the most sophisticated American weapons plus its development of weaponry, Israel has bested every Arab adversary that sought to erase its existence. This has been the case throughout.Arab politicians and jihadist elements never made a secret of their desire to bring about the elimination of Israel. "Evil Zionist regime", "Death to Israel", and "We will wipe you off the face of the earth" have been routine threats against Israel over the decades, forcing the latter to be always on alert, becoming a highly militarised state in the process.We have already mentioned the former Iranian president Ahmadinejad above. The late Yasser Arafat, deceased chief of the Palestinian Liberation Organisation (PLO) was hostile to Israel throughout his life, never ceasing to boast that "Very soon, all of Jerusalem will be the capital of the Palestinian state".For a Jew, Jerusalem is his very flesh and blood; indeed, his very life. Such utterances were nothing less than existential threats. Some Arab regimes sought to acquire the nuclear weapon against Israel.Saddam Hussein of Iraq was suspected to be developing one in his Osirak reactor, which Israel wiped out in a surprise air raid in 1981. Given this history, it is naïve of today's experts and TV anchors to be so dismissive of an

# Trump announced cease-fire between Iran-Israel!



The prevailing situation between Iran and Israel has been getting worse by the day with intense exchange of fire between the two countries. However, U.S. president Donald Trump has finally reacted to the situation as he announced a complete ceasefire between the two countries.Trump has officially communicated that it has been fully agreed by and between Israel and Iran that there will be a Complete and Total CEASEFIRE (in approximately 6 hours from now, when Israel and Iran have wound down and completed their in progress, final missions!), for 12 hours, at which point the War will be considered, ENDED!Officially, Iran will start the CEASEFIRE and, upon the 12th Hour, Israel will start the CEASEFIRE and, upon the 24th Hour, an Official END to THE 12 DAY WAR will be saluted by the World. During each CEASEFIRE, the other side will remain PEACEFUL and RESPECTFUL.On the assumption that everything works as it should, which it will, I would like to congratulate both Countries, Israel and Iran, on having the Stamina, Courage, and Intelligence to end, what should be called, "THE 12 DAY WAR."However, Iran's representative Agarchi stated that there is no immediate agreement between the two countries and said the final decision will be taken later.

# "US Visa Rules Tighten: Social Media Under Scrutiny"




The United States has implemented stricter visa regulations, particularly since Donald Trump's presidency. A significant change is the scrutiny of applicants' social media activities. Visa seekers must now grant access to their social media profiles. Authorities are examining whether these accounts are public and reviewing previous posts, photos, and interactions.If an account is private or contains questionable content, it might delay or hinder the visa approval process. This initiative, part of Trump-era immigration reforms, aims to enhance background checks and prevent individuals deemed a national security threat from entering the country.Critics argue that this measure infringes on privacy and freedom of expression. However, supporters believe it enhances safety by adding an extra layer of security. Those planning to apply for a US visa should ensure their social media presence aligns with US security standards .Applicants are advised to maintain clean and open social media profiles to avoid complications during the visa application process. The new regulations reflect a broader effort to tighten immigration controls and ensure national security.This approach has sparked debate over its implications for personal privacy versus national safety. While some see it as necessary for protection, others view it as an overreach into personal freedoms.The changes underscore the importance of being mindful about online activities when seeking entry into the United States. As these regulations continue to evolve, staying informed about current requirements is crucial for prospective visa applicants.

# What A Twist: Iran says Trump begged for ceasefire



The ongoing conflict between Israel and Ira has taken a new twist with the involvement of the United States of America and its president Donald Trump. Last night, Trump announced that common ground has been found between the two countries and an immediate ceasefire agreement will be enforced. However, Iran's state-run TV announced that a ceasefire was declared between Iran and Israel, claiming that it was forced on Israel and that former U.S. President Donald Trump had "begged" for it.This came after Iran attacked a U.S. base in Qatar. Soon after, Trump publicly declared a "complete and total ceasefire" between Israel and Iran. He said strong U.S. military action, including attacks on Iran's nuclear sites, made Iran agree. Trump also thanked Iran for giving advance warning before launching missiles.However, the situation remained tense. After the ceasefire was supposed to begin, Iran fired missiles into Israel, killing 3–4 people in Beersheba. Iran's Foreign Minister said Iran would stop attacks only if Israel stopped its airstrikes by a set deadline, around 4 a.m. Tehran time.He added that there was no official agreement between the two sides yet. Israel did not confirm the ceasefire, but reports said Israeli airstrikes had stopped by early Tuesday. Air raid sirens still continued to go off in some areas.

# Indian-Origin Woman Killed in Canada; Partner Charged



Recently, the tragic news of another Indian-origin woman losing her life in Canada has surfaced. Shalini Singh's remains were discovered at a landfill in Ontario. Her disappearance was reported on December 10th last year. This incident follows closely after the death of Indian student Tanya Tyagi in Canada.The Hamilton police have charged Jeffery Smith, Shalini's live-in partner, with second-degree murder and indignity to human remains. DNA analysis confirmed that the remains belonged to Shalini Singh. The couple had reportedly been together for five to seven years.

**Investigation and Charges**

Authorities arrested Jeffrey Smith, aged 42, on May 21 after discovering partial human remains at the site. Smith has a history of violent behaviour, having previously attacked his mother. Despite this, Shalini had supported him during their relationship. Police officials identified Jeffery Smith as the suspect in this case. His past violent behaviour raised concerns among investigators. The charges against him reflect the severity of the crime and aim to bring justice for Shalini Singh.

**Background and Relationship**

Shalini Singh and Jeffery Smith had been living together for several years before this tragic event unfolded. Their relationship spanned between five to seven years, according to police reports. Despite Smith's violent tendencies, Shalini chose to stay with him.This incident highlights ongoing concerns about domestic violence and its impact on victims. The community is left grappling with the loss of another individual due to such circumstances.The discovery of Shalini's remains has shocked many, prompting discussions about safety and support for those in abusive relationships. Authorities continue their investigation to ensure justice is served for Shalini Singh.

# Meme on Phone Gets Tourist Barred from U.S. Entry



The Trump administration in the United States is intensifying its scrutiny of foreign nationals, particularly students applying for visas. Officials are now examining applicants' social media profiles as part of this process. Recently, a 21-year-old tourist from Norway, Mads Mikkelsen, claimed he was denied entry into the USA due to a meme found on his phone.Mikkelsen explained that the meme depicted US Vice President JD Vance with an exaggerated bald head and cartoonish features. Upon arriving at New Jersey airport, immigration officials questioned him and took him to a separate room. There, they requested his shoes, mobile phone, and backpack.

Social Media Scrutiny

Officials accused Mikkelsen of involvement in drug trafficking, terrorism plots, and right-wing extremism. He clarified that the meme was automatically saved from a group chat app and was intended as a joke. Additionally, officials disapproved of a photo showing him with a handmade wooden pipe.Mikkelsen stated both images were saved to his camera roll from a chat app without his intention. "I really didn't think that these innocent pictures would put a stop to my entry into the country," he remarked. The officers reportedly pressured him to unlock his phone.

Pressure and Threats

Mikkelsen recounted that officials threatened him with jail time or a $5,000 fine if he refused to unlock his device. This incident highlights the increasing scrutiny faced by foreign visitors under current US policies.The situation underscores the heightened vigilance by US authorities regarding digital content carried by travelers. It serves as a reminder for tourists to be cautious about what is stored on their devices when entering the country.










# భారత్ పరాజయం.. ఫీల్డింగ్ లోపాలే కీలకం!




లీడ్స్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ జట్టుతో 5 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమికి ప్రధాన కారణం ఫీల్డింగ్ లోపాలే. ఒక్క యశస్వి జైస్వాల్ మాత్రమే ఈ మ్యాచ్‌లో 4 క్యాచ్‌లను జారవిడిచాడు.మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ప్రకారం.. యశస్వి జైస్వాల్ తన చేతికి కట్టుకున్న స్ట్రాప్(పట్టి) వల్లనే ఈ సమస్య తలెత్తింది. ఈ స్ట్రాప్ వేసుకోవడం వల్ల వేళ్లు సరిగ్గా వంగలేదని, ఇది క్యాచ్‌లు పట్టడానికి ఆటంకంగా మారుతుందని కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో వివరించాడు. స్ట్రాప్ వల్ల వేళ్లు ఒకే చోట బిగుసుకుపోయి కదలికలు కష్టం అవుతాయని.. అంతేకాకుండా స్ట్రాప్ వల్ల బంతిని పట్టుకోవడం మరింత కష్టమవుతుందని మహ్మద్ కైఫ్ పేర్కొన్నాడు. దీనివల్ల బంతికి, చేతికి మధ్య నేరుగా సంబంధం ఏర్పడదని కైఫ్ చెప్పాడు.మహ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. “యశస్వి జైస్వాల్ ఎందుకు క్యాచ్‌లు జారవిడుస్తున్నాడు? మనం డ్యూక్ బంతితో ప్రాక్టీస్ చేస్తున్నాం. మనకు గాయం అయినప్పుడు స్ట్రాప్ వేసుకుంటాం. అలాంటి పరిస్థితుల్లో వేళ్లు బిగుసుకుపోయి కదలలేవు. స్ట్రాప్ స్పాంజ్ లాగా మారడం వల్లే క్యాచ్ పట్టలేరు. ఈ క్రమంలో చేతుల్లోంచి నుంచి బంతి ఎగిరిపోతుంది. కాబట్టి ఇది నష్టదాయకం. బంతితో సహజమైన సంబంధాన్ని కోల్పోకూడదు.” అని పేర్కొన్నారు.యశస్వి జైస్వాల్ మాత్రమే కాదు.. ప్రపంచంలోని అత్యుత్తమ ఫీల్డర్లలో ఒకరిగా పరిగణించబడే రవీంద్ర జడేజా కూడా ఒక సులువైన క్యాచ్‌ను వదిలేశాడు.రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా కూడా ఇంగ్లాండ్ బ్యాటర్లకు లైఫ్ ఇచ్చారు. దీనిని సద్వినియోగం చేసుకునన ఇంగ్లాండ్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు భారత్ కు ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో రెండింటికి దూరంగా ఉండనున్నాడు. మొదటి మ్యాచ్‌లో బుమ్రా మంచి దూకుడుగా కనిపించాడు. మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కాస్త కష్టపడ్డారు. టీమ్ మేనేజ్మెంట్ దిగువ వరుస బ్యాటింగ్‌పై కూడా దృష్టి పెట్టాలి.

# మైఖేల్ వాన్, వసీం జాఫర్ మధ్య మాటల యుద్ధం



ఇంగ్లండ్‌పై టీమిండియా ఓటమి..భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్‌గా తొలిసారి వ్యవహరించిన శుభ్‌మన్ గిల్‌తో సహా నలుగురు భారత బ్యాటర్లు సెంచరీలు నమోదు చేశారు. ఒకే టెస్ట్‌లో భారత్ తరఫున ఐదు సెంచరీలు చేయడం చరిత్రలో ఇదే మొదటిసారి. అయితే ఐదు సెంచరీలు నమోదు చేసిన జట్టు ఓడిపోవడం కూడా ఇదే తొలిసారి. దీనిపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగింది.మైఖేల్ వాన్, వసీం జాఫర్ మధ్య సోషల్ మీడియాలో తరచూ ఇలాంటి సరదా చర్చలు జరుగుతుంటాయి. ఒకరినొకరు ఆటపట్టించే అవకాశాన్ని వీరు ఎప్పుడూ వదులుకోరు. ఇంగ్లండ్ భారత్‌ను తొలి టెస్ట్‌లో ఓడించిన తర్వాత మైఖేల్ వాన్ కూడా అదే చేశాడు. మైఖేల్ వాన్ ఎక్స్ వేదికగా వసీం జాఫర్‌ను ట్యాగ్ చేస్తూ.. “ఈవెనింగ్ వసీం జాఫర్.. మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. 1-0” అని రాసుకొచ్చాడు. ఇంకేముంది.. వసీం జాఫర్ కూడా వెంటనే బదులిచ్చాడు.మాజీ భారత క్రికెటర్ వసీం జాఫర్ తన హాస్యపూరిత పోస్టులతో తరచుగా వార్తల్లో నిలుస్తుంటారు. వసీం జాఫర్ మైఖేల్ వాన్ భారత బ్యాటింగ్‌ను చూసి ఆశ్చర్యపోయినప్పటి ఒక ఫోటోను షేర్ చేశాడు. ఆ ఫోటోతో పాటు “ ఒక యువ భారత జట్టు మిమ్మల్ని ఈ విధంగా ఇబ్బంది పెట్టినందుకు సంతోషిస్తున్నాను. విజయాన్ని ఆస్వాదించు మైఖేల్.. మేము తిరిగి వస్తాం” అని రాసుకొచ్చాడు. అయినా మైఖేల్ వాన్ ఆగలేదు. దీనికి కూడా బదులిస్తూ “ఇప్పుడు 4-0 కూడా కావచ్చు వసీం” అని రాసుకొచ్చాడు. టీమిండియా తొలి టెస్టులో చివరిరోజు వరకు గట్టి పోటీ ఇచ్చింది. అయితే భారత్ ఓటమికి ప్రధాన కారణాలు చెత్త ఫీల్డింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల వైఫల్యం, బౌలింగ్ లోపాలు, రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు కొట్టినా, వికెట్ కీపర్‌గా అతని నుంచి చాలా తప్పులు జరిగాయి.చివరి రోజు ఇంగ్లాండ్ కు విజయం కోసం 350 పరుగులు అవసరం కాగా.. వారు 5 వికెట్ల తేడాతో విజయం సాధించారు. ఓపెనర్ బెన్ డకెట్ 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. రెండో టెస్ట్ జులై 2న జరగనుంది.

# వేటకు సిద్ధమైన రష్మిక.. ఈసారి నెవ్వర్ బిఫోర్ అనేలా..




ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ గా క్రేజ్ అందుకుంటున్న వారిలో రష్మిక టాప్ లిస్టులో ఉందని చెప్పవచ్చు. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బిగ్ హిట్స్ చూసిన అమ్మడు ఇటీవల కుబేర సినిమాతో మరో బిగ్ హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రయోగాత్మక సినిమాతో సిద్ధమవుతోంది. అన్‌ఫార్ములా ఫిలిమ్స్ బ్యానర్ పై వస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా ‘రష్మిక అన్‌లీష్డ్’ అనే ట్యాగ్‌తో నేషనల్ క్రష్ రష్మిక కొత్త రోల్‌లో కనిపించనుందన్న అంచనాలు మొదలయ్యాయి.ఈ రోజు ఉదయం రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. పొదల మధ్యలో అగ్నితో తగలబడ్డ చెట్టు ఒడిలో నిఖార్సైన యాక్షన్ లుక్‌లో రష్మిక చేతిలో కఠినంగా ఒక ఆయుధం పట్టుకుని నిలబడి ఉంది. ఆమె వెనక జనం టార్చ్‌లతో వెంబడిస్తున్న దృశ్యం ఉన్న పోస్టర్‌లో “హంటెడ్, వుండెడ్, అన్‌బ్రోకెన్” అనే ట్యాగ్ లైన్ కూడా ఉంది. ఇది పూర్తిగా హీరోయిన్ డ్రివన్ యాక్షన్ థ్రిల్లర్ అని స్పష్టమవుతోంది.రష్మిక ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ, “ఇంతవరకూ నన్ను మీరు చూసింది ఒక ముద్దుగా నవ్వే అమ్మాయిగా మాత్రమే. కానీ ఈసారి నేను చూపించబోయే రష్మిక పూర్తిగా భిన్నంగా ఉంటుంది. నేను ఎంతో కష్టపడి చేసిన పాత్ర ఇది. టైటిల్‌ను గెస్ చేస్తే కచ్చితంగా కలుస్తా” అని చెప్పారు. రేపు ఉదయం 10:08కి టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.ఈ సినిమాను అన్‌ఫార్ములా ఫిలిమ్స్ వారు భారీ స్థాయిలో రూపొందించనున్నారు. దర్శకుడు, సాంకేతిక బృందం వివరాలు ఇంకా వెల్లడించలేదు కానీ పోస్టర్ చూసిన ప్రతీ ఒక్కరూ ఇదొక హై ఇంటెన్సిటీ కథగా భావిస్తున్నారు. రష్మిక కెరీర్‌లో ఇది అత్యంత వేరయింట్ షేడ్స్ ఉన్న పాత్ర కావచ్చు. ఆమెకు ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ కూడా చేయాల్సి వచ్చిందని సమాచారం.ఇప్పుడు ఈ అన్‌టైటిల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌తో మరో ప్రయోగానికి ఆమె రెడీ అవుతోంది. ఈ సినిమా టైటిల్ రేపే విడుదల కానున్న నేపథ్యంలో రష్మిక ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమా కూడా చేస్తోంది. ఇక బాలీవుడ్ లో తామ, కాక్టెయిల్ 2 కూడా లైనప్ లో ఉన్నాయి. మరి ఈ సినిమాలతో అమ్మడు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# ఉస్తాద్ పాప కిల్లర్ లుక్!




టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా గుర్తింపు అందుకుంటున్న శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా మారింది. గుంటూరు కారం సినిమాతో మరోసారి అందం, అభినయంతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న ఈ బ్యూటీ.. ప్రస్తుతం పలు పెద్ద సినిమాల్లో నటిస్తోంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ సరసన “ఉస్తాద్ భగత్ సింగ్” చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.ఇక ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా సెట్స్ నుంచి ఓ స్టన్నింగ్ లుక్ బయటకు వచ్చింది. గన్ పట్టుకున్న శ్రీలీల ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఓ చేతితో గన్‌ను పట్టుకుని.. తన కళ్ళతో మైమరపించేలా చూపించగా, ఆమె ముకానికి పెట్టిన చిన్న బొట్టు, సంప్రదాయ సౌందర్యానికి ప్రతిరూపంగా నిలిచింది. అదే సమయంలో గన్ లుక్ ఆమెలోని రఫ్ అండ్ ఫైర్ యాంగిల్‌ను హైలైట్ చేస్తోంది.ఈ ఫొటోను సినిమాటోగ్రాఫర్ అయనంక బోస్ క్లిక్ చేయగా.. నెటిజన్లు ఆమె లుక్‌పై ఫిదా అవుతున్నారు. కళ్ళలోని ఫైర్, హావభావాలు ఈ లుక్‌కి అదనపు ఆకర్షణను తెచ్చిపెట్టాయి. ఇప్పటి వరకూ శ్రీలీల కనిపించిన పాత్రల్లో ఇది పూర్తిగా డిఫరెంట్ గా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. గ్లామర్‌తో పాటు యాక్షన్ డోస్ కూడా పెరగబోతోందని భావిస్తున్నారు.ఇప్పటికే గ్లామర్ పాత్రల్లో మెప్పించిన శ్రీలీల.. ఈసారి పవర్‌ఫుల్ రోల్‌తో ఆకట్టుకునేందుకు రెడీ అవుతోంది. పవన్ కళ్యాణ్ సరసన నటించే ఛాన్స్ రావడం.. ఆమె కెరీర్‌కి బిగ్ బ్రేక్ గా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం షూటింగ్ స్పీడ్‌గా జరుగుతుండగా.. ఆమె యాక్టివ్ సోషల్ మీడియా ప్రెజెన్స్ కూడా అభిమానుల్లో క్రేజ్‌ను మరింత పెంచుతోంది.ఇక శ్రీలీల వరుస సినిమాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. త్వరలో ఆమె జూనియర్, మాస్ జాతర వంటి సినిమాల్లో కూడా కనిపించబోతోంది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ అవకాశాలు కూడా అందుకుంటున్న శ్రీలీల, గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ కూడా చూపిస్తూ అగ్ర హీరోయిన్ల జాబితాలో నిలవబోతున్నదనే టాక్ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఇక ఉస్తాద్ భగత్ సింగ్‌లో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందన్నదానిపై మాత్రం అభిమానుల్లో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది.

# రౌడీ ‘కింగ్‌డమ్’కు డెడ్‌లైన్ పెట్టేశారా?

లైగర్ దారుణమైన డిజాస్టర్ తరువాత చాలా కామ్ అయిపోయాడు. ‘వరల్డ్ ఫేమస్ లవర్’ నుంచి బ్యాడ్ ఫేజ్‌ని ఎదుర్కొంటున్న ఆయన ఇకనైనా మళ్లీ ఓల్డ్ ట్రాక్‌లోకి రావాలని, తనదైన మార్కు సినిమాతో మళ్లీ బాక్సాఫీస్ వద్ద రచ్చ చేయాలని రౌడీ బాయ్స్ కోరుకుంటున్నారు.అది కింగ్‌డమ్ నెరవేరుతుందని చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు. కానీ ఈ సినిమాకు అనుకోని అడ్డంకులు ఎదురవుతూ రిలీజ్ నిరవధికంగా వాయిదాపడుతూ వస్తోంది. ఇప్పటికే రెండు మూడు దఫాలుగా రిలీజ్ వాయిదాపడుతూ వచ్చింది. దీంతో సినిమాపై క్రేజ్ తగ్గే ప్రమాదం ఉందని మేకర్స్, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ‘జెర్సీ’ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్న మూవీ ఇది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.తన ప్రతి సినిమా రిలీజ్‌ని పక్కా ప్రణాళికతో ప్లాన్ చేసి మరీ అనుకున్న సమయానికి



రిలీజ్ చేసే నాగవంశీ కింగ్‌డమ్ విషయంలో మాత్రం లెక్క తప్పుతున్నారు. ఇప్పటికే రెండు మూడు దఫాలుగా రిలీజ్ డేట్ వాయిదాపడుతూ వచ్చిన ఈ మూవీకి తాజాగా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డెడ్‌లైన్‌ని పెట్టినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఓటీటీ ప్లాట్ ఫామ్ పెడుతున్న డెడ్ లైన్‌తో పాటు పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లు కూడా ఈ ప్రాజెక్ట్‌కు పెద్ద అడ్డంకిగా మారి ఇబ్బందికర వాతావరణాన్ని క్రియేట్ చేస్తుండటం గమనార్హం.ఈ మూవీ కూడా గత కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా దీన్ని జూలై 24న రిలీజ్ చేయాలని మేకర్స్ ఫైనల్ చేశారు. డేట్‌ని కూడా రీసెంట్‌గా ప్రకటించడం తెలిసిందే. ఇదే ఇప్పుడు కింగ్‌డమ్‌కు తీవ్ర ఇబ్బందికర పరిస్థితితుల్ని క్రియేట్ చేస్తోందట. ఈ మూవీ రిలీజైన రెండవ రోజే అంటే జూలై 25నే కింగ్‌డమ్‌ని రిలీజ్ చేయాలని ఓటీటీ వర్గాలు డెడ్‌లైన్ పెట్టేయడంతో టీమ్ ఏం చేయాలో తెలియని అయోమయానికి లోనవుతోందట. సూర్య దేవర నాగవంశీ గత కొన్ని రోజులుగా పవన్ హరి హర వీరమల్లు రిలీజ్‌ని బట్టి తమ కింగ్‌డమ్‌ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. కానీ ఇప్పుడు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఒత్తిడితో హరి హరతో ఢీకొట్టక తప్పని పరిస్థితి. దీంతో అదే రోజున కింగ్‌డమ్‌ని రిలీజ్ చేయాలని భావిస్తున్నారట. అదే జరిగితే రౌడీ వర్సెస్ పవన్ పోటీ అనివార్యం అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM